డీకే ఆదికేశవులునాయుడు దంపతుల సేవలు చిస్మరణీయం
-డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ పారిశ్రామికవేత్త, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు, ఆయన సతీమణి సత్యప్రభ సేవలు చిరస్మరణీయమని ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యనాయుడు కుమారుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ అన్నారు. తొట్టంబేడు మండలం ఇలగనూరులో గురువారం డీకే ఆదికేశవులునాయుడు, సత్యప్రభ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీకే ఆదికేశవులు నాయుడు, సత్యప్రభ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ డీకే ఆదికేశవులు నాయుడు కుటుంబం గురించి రాష్ట్రంలో తెలియని వారు లేరన్నారు. ఆదికేశవులునాయుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త మాత్రమే కాకుండా టీటీడీ ఛైర్మన్‌గా పార్లమెంటు సభ్యులుగా సేవలు అందించారన్నారు. తన తండ్రి పోతుగుంట గురవయ్యనాయుడు శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు సుపరిచితులు అన్నారు. తన తండ్రి గురవయ్యనాయుడు ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు. ఈ రెండు కుటుంబాల వారసునిగా ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నానన్నారు. ఈ అవకాశం తనకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారి లాగానే తాను కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని డాక్టర్ పోతుగుంట రాజేష్ చెప్పారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, రైతు విభాగం అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు, రాంబట్లపల్లి భాస్కర నాయుడు, రామచంద్ర నాయుడు, చెన్ను రాఘవులు, ఎస్సీ సెల్ నాయకులు సుబ్రహ్మణ్యం, రత్నయ్య, రాజా, బాలాజీ, సోమశేఖర్ పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరు మాలలు

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు గురువారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దగల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, తమిళనాడు దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ సెల్లద్రొరై, శ్రీ విల్లిపుత్తూరు ఆలయ ఈవో ముత్తురాజ, ట్రస్టుబోర్డు సభ్యుడు మనోహరన్ కలిసి ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవి మాలలను తిరుమల శ్రీవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వీటిని గరుడసేవలో స్వామివారికి అలంకరిస్తామన్నారు. భూదేవి అవతారం గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రంగరాజన్, సుదర్శన్ పాల్గొన్నారు.

కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో శ్రీ మలయప్ప

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, జేఈవో లు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకుని వచ్చే నెల 2వ తేదీ వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రక్తదానం చాలా గొప్పదన్నారు. రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బెస్త చంద్రప్ప, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, రాష్ట్ర మాజీ కార్యదర్శి కంద్రిగ ఉమ, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ నరేష్, డాక్టర్ జి. మధు, కంఠా సుబ్రమణ్యం, నర్సులు మునెమ్మ, భాగ్యలక్ష్మి, బాలాజీ, ఉమాదేవి, కళ, రాష్ట్ర మహిళామోర్చా సభ్యురాలు శైలజ, రాష్ట్ర భవననిర్మాణ కో-కన్వీనరు సొట్ట సుకుమార్, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఓబీసీమోర్చా అధ్యక్షులు బి. డి. బాలాజీ, సీనియర్ నేతలు సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి గోపాల్, జి. వి. అమరనాథ్, మాజీ కౌన్సిలర్ మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, సిరిపురం సుధాకర్, ఇమ్మిడిశెట్టి మోహన్, కలపాటి మోహన్, శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షులు కునాటి నాగరాజు, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ప్రధానకార్యదర్శులు కోనేటి అయ్యప్ప, మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, మోదుగుల నాగరాజు, సి. సుబ్రమణ్యం, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, గునకల వెంకటసుబ్బయ్య, జిల్లా సభ్యురాలు ఉమా సింగ్, సుశీలమ్మ, మల్లికమ్మ, హేమ, ఓబీసీమోర్చా నేతలు మెండు బాలగురవయ్య యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, వెంకటేష్ అచ్చారి, పెద్దపాలెం రవిఅచ్చారి, బొక్కసం యుగంధర్, బొక్కసం కిరణ్ మణి, ధర్మయ్య యాదవ్, కోట వెంకటేష్, కె. రాజనాల, బాల గురునాథం, పూజారి కార్తిక్, జి. శివ, ఎన్. శ్రీనివాసులు, కేతినేని బాలాజీ, పుచ్చకాయల రమేష్ యాదవ్, యువమోర్చా నేతలు తాడికొండ్ల భరత్ కుమార్, కటికం చంద్రశేఖర్, సజ్జ హరీష్, సాయి, నాని, అబ్దుల్లా, విజయ్, నరేష్, సింగమాల కుమార్, దళితమోర్చా యతీశ్, సెక్యూరిటీ రాజా నరసింహులు, కల్పన, సరితా, రాణెమ్మ, గురవమ్మ, జి. నాగరాజు, ఈడూరు సురేష్, రమేష్, చెంచురెడ్డి, భాస్కర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బలరామ జయంతి రైతు దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ కిసాన్ సంగ్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సుఖ బ్రహ్మశ్రీ లో 21 సెప్టెంబర్ 2023 ఉదయం 10:30 గంటల నుండి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన బలరామ జయంతి రైతు దినోత్సవాన్ని వైభవంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాగారెడ్డి హరి కుమార్ రెడ్డి భారతీయ కిసాన్ సంగ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమారస్వామి బికెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారెడ్డి సుఖ బ్రహ్మ ఆశ్రమ పీఠాధిపతులు స్వామీజీ అదే విధంగానే ప్రముఖ వ్యక్తులు దశరధాచారి గారు తదితరులు పాల్గొన్నారు జలగం కుమారస్వామి మాట్లాడుతూ బలరామ జయంతి రైతు దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న రీ సర్వే సక్రమంగా జరగట్లేదని దానిని సక్రమంగా జరిగే విధంగా చూడాలని వారు కోరారు ఈ సమావేశంలో ప్రధానంగా 65 సంవత్సరాలు నిండి 70 సంవత్సరాలు లోపు ఉన్న రైతులను ఘనంగా సన్మానించారు కాళహస్తి తొట్టంబేడు కే వి పురం మండలంలోని రైతులను 65 మందిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మూడు మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమంలో మూడు మండలాల ఎఫ్ఈఓ కార్యకర్తలు డైరెక్టర్లు పాల్గొన్నారు

తుమ్మలగుంటలో అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినాయక చవితి వారోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడ ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకరరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వారోత్సవాల్లో భాగంగా ఏటా తుమ్మలగుంట లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సుమారు 600మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, లోకేష్ నాయుడు, తేజ, నితీష్, హరి, చరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సేవలు మరింతగా అందుబాటులోకి రావాలి

విశాలాంధ్ర- తిరుపతి : తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌పై ప్రభుత్వ వైద్యశాలల్లో ఆరోగ్యశ్రీ సేవల పై అవగాహన కల్పించి వైద్య సేవలు మరింత పెంచాలని, ప్రాథమిక విద్య లో బడిమానేసిన పిల్లలు ఉండరాదని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు తో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్య శాఖ జగనన్న ఆరోగ్య సురక్ష, తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ సేవలు , ప్రభుత్వ వైద్య శాలల్లో ఆరోగ్యశ్రీ సేవలు మరింతగా పెరగాలని అన్నారు. ప్రత్యేకంగా యుక్తవయసు ఆడ పిల్లల్లో గర్భిణీల విషయంలో రక్త హీనతకు ఆస్కారం లేకుండా సరైన సమయానికి వైద్యసేవలు, పౌష్టి కాహారం, ఐఎఫ్ఏ టాబ్లెట్స్ పంపిణీ చేస్తూ తరచూ మానిటర్ చేయాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే , హెల్త్ క్యాంపు లు పక్కగా నిర్వహించాలని అన్నారు. నాడు - నేడు పనులు త్వరగా పూర్తికా కావాలని , ప్రాథమిక విద్యలో బడి మానేసిన పిల్లలు వుండరాదని ఇంటర్ విద్యార్థుల సప్లీ తప్పక వ్రాసే విధంగా ఆర్ ఐ ఒ చర్యలు తీసుకోవాలని, మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సమీక్షలో సిపిఓ ప్రేమచంద్రా రెడ్డి, డిఎల్‌డిఓ సుసీలా దేవి, పిడిలు ఐసిడిఎస్ జయలక్ష్మి , హౌసింగ్ వెంకటేశ్వర్లు, ఎస్ సి వెల్ఫేర్ ఆఫీసర్ చెన్నయ్య, డిఎంహెచ్ ఓ శ్రీహరి, ఆరోగ్య శ్రీ జిల్లా మేనేజర్ శివ కుమార్, డా శ్రీనివాస రావు, ఫ్యామిలీ డాక్టర్ కోఆర్డనేటర్ డా.హనుమంతరావు, ఆర్ఐఓ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీవారి గరుడ సేవ

ప్రత్యేక ఏర్పాట్లు - పటిష్ట భద్రత
గ్యాలరీల రీఫిల్లింగ్ ఏర్పాట్లు
ద్విచక్ర వాహనాలకు నో ఎంట్రీ
పాసుఉంటేనేసొంతవాహనాలనుకూ అనుమతి

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు 22న శుక్రవారం జరుగనున్న గరుడసేవ రోజున విశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు 2 లక్షల మంది భక్తులు గ్యాలరీల్లో వేచి ఉండే అవకాశముంది. గరుడ సేవ దర్శనం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్ వెస్ట్ కార్నర్, గోవిందనిలయం నార్త్ వెస్ట్ గేట్, నార్త్ ఈస్ట్ గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి అనుమతించేలా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గరుడ వాహనాన్ని రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరూ దర్శించుకునేలా అర్ధరాత్రి 2 గంటల వరకైనా నెమ్మదిగా ముందుకు కదిలేలా ప్రణాళిక రూపొందించారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఉదయం 8 నుండి రాత్రి 1 గంట వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోనూ ఉదయం నుండి రాత్రి వరకు పులిహోర, టమోటా బాత్, బిసిబెళాబాత్ తదితర అన్నప్రసాదాల ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. భక్తుల కోసం 2.50 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశారు. ఆలయ నాలుగు మాడవీధుల్లో పరిశుభ్రత, కాటేజీలు, యాత్రికుల వసతి సముదాయాలు, సామూహిక మరుగుదొడ్ల వద్ద మెరుగైన పారిశుద్ధ్యం కోసం బ్రహ్మోత్సవాల రోజుల్లో అదనంగా వెయ్యి మంది సిబ్బందిని తీసుకున్నారు. భక్తుల కోసం నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 524 తాగునీటి డ్రమ్ములను ఏర్పాటుచేసి శ్రీవారి సేవకుల ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 1130 మంది టీటీడీ నిఘా మరియు భద్రతా సిబ్బందితోపాటు 3,600 మంది పోలీసులతో పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. గరుడసేవకు ప్రత్యేకంగా 1200 మంది పోలీసులతో అదనపు భద్రత కల్పించారు. ఆలయ మాడ వీధులు, ఇతర ప్రాంతాల్లో 2,770 సిసి కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తారు. ఘాట్ రోడ్లలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సాయంత్రం 6 గంటల నుండి సెప్టెంబరు 23వ తేదీ శనివారం ఉదయం 6 గంటల వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలను టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి పాత చెక్ పాయింట్ వద్ద ద్విచక్ర వాహనాలను పార్క్ చేసుకునే సదుపాయాన్ని టీటీడీ కల్పిస్తోంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. ఆర్‌టిసి బస్సుల్లో 3 వేల ట్రిప్పుల ద్వారా దాదాపు 3 లక్షల మందిని తరలించేందుకు చర్యలు చేపట్టారు. భక్తులకు వైద్యసేవల కోసం మాడవీధుల్లో నాలుగు మూలల్లో మొబైల్ క్లినిక్‌లు, 7 అంబులెన్సులు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఏర్పాటు చేస్తారు. గరుడసేవ నాడు వాహనసేవను తిలకించేందుకు మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న మ్యూజియం, వరాహస్వామి విశ్రాంతి గృహం, అన్నదానం కాంప్లెక్స్, రాంభగీచా విశ్రాంతి గృహం, ఫిల్టర్ హౌస్ ఇతర ప్రాంతాల్లో కలిపి 20 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దారుణం:పనబాక లక్ష్మి

విశాలాంధ్ర - గూడూరు : అసెంబ్లీ సమావేశాలలో టీడీపీ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేయడం దారుణమని మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం కార్యక్రమం పార్టీ కార్యాలయంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలకు సంఘీభావం తెలుపడానికి కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూస్కిల్ డెవలప్మెంట్ లో అక్రమణలు జరిగాయని చంద్రబాబు నాయుడు గారిని అక్రమ రిమాండ్ కి పంపింది ఈ ప్రభుత్వం. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఐటీ డెవలప్మెంట్ లో దేశానికే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు వారు రిమాండ్ లో మా నాయకుని కోసం ఐటీ ఉద్యోగస్తులు ఇతర రాష్ట్రాలలో బయటకు వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. అది మా నాయకుని గొప్పతనం. రిమాండ్ లో ఉన్న మా నాయకునికి సరైన సదుపాయాలు ఏర్పరచకుండా సైకో ఆనందం పండుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఎక్కడ మా నాయకుడి అక్రమ అరెస్ట్ అని మా శాసన సభ్యులు ప్రశ్నిస్తారో అని అసెంబ్లీ సమావేశలు నుండి సస్పెండ్ చేశారన్నారు. స్పీకర్ మా శాసన సభ్యుల పట్ల ప్రవర్తించిన తీరు చాలా దారుణం అన్నారు. ఈ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన మా నాయకుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తాడు, ఈ ప్రభుత్వ పాలనకు స్వస్తి చెప్పి ముఖ్యమంత్రి కావడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు జలీల్ అహ్మద్, ఎంపీటీసీలు దారా సురేష్, యానాటి నారాయణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోను శివకుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ సభ్యులు గోపాల్, పార్లమెంట్ ఎస్సీ సెల్ సభ్యులు కృష్ణయ్య, రమణయ్య, శ్రీనివాసులు, దయాకర్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీమ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య, మహిళలు భారతి, శైలజ, సుప్రజ, లక్ష్మి, మహాజన సైన్యం సురేంద్ర, మండల ప్రధాన కార్యదర్సులు చిన్నరావు, చిరంజీవి, మండల ఎస్సీ, మైనారిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు, అలీ హుస్సేన్, కీరవాణి, జాకీర్, మురళి, మస్తాన్ బాషా, బుజిగేంద్ర, గౌస్ బాషా, మణి, బషీర్, అధిక సంఖ్యలో ఎస్సీ, మైనారిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపి తుడుచుకు పెట్టుకోపోవడం ఖాయం-డా. హెలెన్

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రజా గ్రహంతో రాష్ట్రంలో వైసీపీ తుడుచుకు పెట్టుకుపోవడం ఖాయమని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ హెలెన్ స్పష్టం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సత్యవేడులో గురువారం టీడీపీ ఇంచార్జీ డా. హెలెన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ నాయకులు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెలెన్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఆప్రజాస్వామ్య పద్ధతిలో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లో అసహనం నెలకొని ఉన్నా, ప్రస్తుతం మౌనంగా భరిస్తున్నారని చెప్పారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటు అనే ఆయుధంతో ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని చీల్చి చండాడెందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కుబేంద్రన్, సాధు, ఎంఎస్ రవి, అరుల్ ప్రకాష్, ఎండి కుమార్, అన్బు, పరశురాం శిల్పి, జాన్సన్, ప్రేమ్ కుమార్, సురేష్ తిరుపతి మైనార్టీ నాయకులు చాంద్ బాషా, అజీజ్ సాహెబ్, బాజీ సాహెబ్, బాబు సాహెబ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సుబ్రహ్మణ్యం రాజు, పరమశివం, శివకుమార్, పృధ్వీరాజ్, మనోహర్ నాయుడు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు ప్రాస్పరో జట్లు

విశాలాంధ్ర - గూడూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలు గూడూరు పట్టణంలోని హెచ్ డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. అండర్ 14, 17 బాలుర, బాలికల విభాగాలలో ఈ పోటీలు హెరాహెరీగా కొనసాగాయి. అండర్ 17 బాలికల విభాగంలో ప్రాస్పరో స్కూల్ కు చెందిన లక్ష్మీ ప్రియ, అంషద్ ఫర్హీన్ జట్టు ఫైనల్ పోటీలలో కోట బాలికల జట్టుపై గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అలాగే అండర్ 17 బాలుర విభాగంలో చిట్టమూరు మండల జట్టుపై గూడూరు ప్రాస్పరోకు చెందిన షేక్ సాధిక్ నాయబ్, ప్రేమ్ జట్టు విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాదించింది. ఈ క్రీడా పోటీలలో పీడీ కరీముల్లా, కోట, చిట్టమూరు, చిల్లకూరు మండలాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో..
కల్పవృక్ష, సర్వ భూపాల వాహనాలపై కల్యాణ వెంకన్న

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం ఉదయం స్వామి వారు శ్రీ రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై దర్శమిచ్చారు. మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ గ్రామ వీధుల్లో కోలాహలంగా వాహన సేవ జరిగింది. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామికి వేడుకగా స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు.

తిరుమల వెంకన్నకు శ్రీవిల్లిపుత్తూరు మాలలు
- చెన్నై గొడుగులు రాక

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు గురువారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దగల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, తమిళనాడు దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ సెల్లద్రొరై, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ ఈవో ముత్తురాజ, ట్రస్టుబోర్డు సభ్యుడు మనోహరన్ కలిసి ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలను తిరుమల శ్రీవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వీటిని గరుడసేవలో స్వామివారికి అలంకరిస్తామని తెలిపారు. శ్రీవారి గరుడ సేవ శుక్రవారం నాడు స్వామివారికి అలంకరించేందుకు హిందూ ధర్మార్థ సమితి చెన్నై నుండి తొమ్మిది గొడుగులను ఊరేగింపుగా గురువారం తిరుమలకు తీసుకొచ్చింది. సమితి ట్రస్టీ ఆర్.ఆర్.గోపాల్ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులకు టీటీడీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం ముందు ఈ గొడుగులను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయంలోకి తీసుకెళ్లారు. గరుడసేవలో ఈ గొడుగులను అలంకరించనున్నారు. ఈ సందర్భంగా ఆర్.ఆర్.గోపాల్ మాట్లాడుతూ ఈనెల 16న చెన్నై నుంచి 11 గొడుగుల ఊరేగింపు ప్రారంభమైందన్నారు. చెన్నైలోని చెన్నకేశవ పెరుమాళ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. సెప్టెంబరు 20న బుధవారం రాత్రి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి 2 గొడుగులను సమర్పించినట్టు చెప్పారు. గత 19 సంవత్సరాలుగా తిరుమల శ్రీవారికి గరుడ సేవ నాడు అలంకరించడానికి శ్రీవారికి గొడుగులు సమర్పిస్తున్నామని తెలిపారు.

అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-నగిరి : అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న విజయవాడలో జరుగుతున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. అంగన్వాడి వర్కర్ రెండు ఎల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ, సుజీని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి వర్కర్స్ యూనియన్లు అయినటు వంటి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ,(ఏఐటియు సి) ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) మూడు సంఘాల్లో ఐక్యవే దికగా ఏర్పడి అంగన్వాడి వర్కర్స్ సమస్యల పైన ఐక్య పోరాటం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది

జనసేన నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలకు జనసేన పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా గురువారం ప్రకటించి వారికి నియామక పత్రాలు అందజేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ ఆమోదంతో ఈ కమిటీని ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా వినుత తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులుగా తోట గణేష్, ప్రధాన కార్యదర్శిగా పేట చిరంజీవి, కార్యదర్శిగా బలిపాకు ఉదయ్ కుమార్ అదేవిధంగా తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి గా పేట చంద్ర శేఖర్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పల గోపి, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ కావలి శివ కుమార్, నాయకులు నితీష్ కుమార్, వెంకటరమణ యాదవ్, గురవయ్య జనసైనికులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌ను సన్మానించిన వైకాపా నేతలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డిని పలువురు వైకాపా నేతలు సన్మానించారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్గా రెండోసారి ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నేతలు కె.వి రమణ, గోవిందస్వామి, జోసఫ్,ఎంపీ రవి, శ్రీధర్ రెడ్డి,శేఖర్, అరుణ్, పునీత్ కుమార్, పూలపలని,ఎంపిటిసి మోహన్ రెడ్డి,సర్పంచ్ జయ,అజిత్ కుమార్, ఆనంద్,రాబర్ట్ తదితరులు సుశీల్ కుమార్ రెడ్డికి సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి కూర్చోబెట్టడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఆ దిశగా కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని సూచించారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలోని పలుచోట్ల ద్విచక్ర చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను వద్ద నుంచి 34 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ డిఎస్పి ఏ సురేంద్ర రెడ్డి తెలిపారు. స్థానికలిపిరి పొలిటిషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీలేరు కు చెందిన ఎం వెంకట వేణుగోపాల్ నాయక్ (33) కుప్పంలోని శ్రీ రామ్ ఫైనాన్స్ ప్రైవేటు కంపెనీలో విధులు నిర్వహిస్తూ మూడు సంవత్సరాల క్రితం నిలిచిపోయాడన్నారు. జల్సాలు కలవాడు పడిన అతను ప్రతిరోజు పీలేరు నుంచి తిరుపతికి వచ్చి పలుచోట్ల పార్క్ చేసిన ద్విచక్ర వాహనను చోరీ చేసేవాడని తెలిపారు. అతనిపై నిఘా ఉంచిన అలిపిరి సిఐ అబ్బన్న సూచనల మేరకు ఎస్సై రాజశేఖర్ గురువారం ఉదయం జూ పార్క్ రోడ్లను సైన్స్ సెంటర్ వద్ద నిందితున్ని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి వేరే ఆలోచన విలువ చేసే ముప్పై నాలుగు మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించమన్నారు. నిందితుడు అరెస్టు సొత్తు స్వాధీనంలో సహకరించిన అధికారులు సిబ్బందిని ఆయన అభినందించారు.

తుమ్మలగుంటలో గరుడ సేవకు ఏర్పాట్లు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి నగరానికి చేరువలో ఉన్న తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం గరుడసేవ జరుగనుంది. తిరుపతి చంద్రగిరి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో గరుడ వాహనసేవ ఏర్పాట్లుపై సమీక్ష చేశారు. 150 మంది పోలీసులచే పటిష్ట భద్రత తుమ్మలగుంట గ్రామంలో జరిగే గరుడసేవకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు భద్రత కల్పించేలా సుమారు 150 మంది పోలీసులు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయ మాడ వీధులలో భక్తుల రద్దీ ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, గ్రామ శివార్లలో వాహనాల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం గరుడ వాహన సేవను అర్ధరాత్రి వరకు ఊరేగించేలా నిర్ణయించారు.

సోమల కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం

విశాలాంధ్ర - సోమల : సోమల లోని మండల పరిషత్ పాఠశాలకు సంబంధించిన క్రీడా ప్రాంగణాన్ని స్థానిక శ్రీ కొల్లా వెంకటరమణ నాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. అక్కడ వున్న ప్రాంగణాన్ని సదును చేసి పరిశుభ్రపరచడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు నిర్వయించడానికి క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. సదరు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం మరియు తెలుగు అధ్యాపకులు ఇవి నాయక్ పాల్గొన్నారు. సోమల ఎంపీపీ పాఠశాల సంబంధించిన ప్రదానోఉపాధ్యాయులు ఎన్ ఎల్లయ్య విద్యార్థులు గురించి విద్యార్థుల యొక్క సేవా గుణాన్ని ప్రసంగిస్తూ క్రీడా ప్రాంగణాన్ని ఆటల పోటీలకు అణువుగా పరిశుభ్ర పరిచినందుకు ధన్యవాదములు తెలియజేశారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

వినాయక స్వామికి శ్రీశైలం ఆలయం నుండి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - ఐరాల : తయంబు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానం శ్రీశైలం ఆలయం నుండి పట్టు వస్త్రాలను దేవస్థానం ఈవో శ్రీ లవన్న, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి సమర్పించారు. వీరికి ఆలయ చైర్మన్ ఏ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఏ ఈ ఓ మోహన్, కాణిపాకం దేవస్థానం ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు , సురేష్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

గణనాధునికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం నుండి పట్టు వస్త్రాలను చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు సమర్పించారు. వీరికి ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఏఈఓ ధనపాల్, కాణిపాకం దేవస్థానం ఏఈఓలు ఎస్ వి కృష్ణారెడ్డి, హేమమాలిని,పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో శ్రీ రామచంద్రా ఆసుపత్రి వైద్య సేవలు

విశాలాంధ్ర - వరదయ్య పాలెం : అక్టోబర్ మూడో వారం నుంచి శ్రీసిటీలో చెన్నైలోని శ్రీ రామచంద్రా ఆసుపత్రి వైద్య సేవలు ప్రారంభం కానుంది. ఈ మేరకు శ్రీసిటీ, శ్రీ రామచంద్ర హాస్పిటల్ భాగస్వామ్యంపై ఇటీవల ఒక ఒప్పందం జరిగింది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీరామచంద్ర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వి.ఆర్.వెంకటాచలం అవగాహన ఒప్పందం (ఎంఓయు) పత్రాలను మార్చుకోవడం ద్వారా అధికారికంగా తమ భాగస్వామ్యాన్ని ప్రకటించారు. ప్రో-ఛాన్సలర్ ఆర్.వి.సెంగుతువాన్ కూడా ఇందులో పాల్గొన్నారు.శ్రీ రామచంద్రా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.బి.సుదాగర్ సింగ్ అవగాహన ఒప్పందం (ఎంఓయు) గురించి వివరిస్తూ, అనేక బహుళజాతి కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ ప్రాంగణంలో అత్యున్నత ఆరోగ్య వైద్య సేవలను అందించడానికి తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ వైద్య కేంద్రంలో 24 గంటలూ డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర చికిత్సలు, యాక్సిడెంట్లుతో పాటు పరిశ్రమలలో ప్రమాదాలకు సంబంధించి కూడా తాము వైద్య సేవలు అందిస్తామన్నారు. శ్రీ రామచంద్రా హాస్పిటల్‌తో భాగస్వామ్యం గురించి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రస్తావిస్తూ, శ్రీసిటీకి సంబంధించి ప్రతి అంశంలోను ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించడం తమ లక్ష్యం అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య సేవల కోసం శ్రీరామచంద్ర ఆసుపత్రిని ఎంచుకున్నామని చెప్పారు. చెన్నైలోని అత్యుత్తమ ఆసుపత్రుల్లో ఇది ఒకటిగా పేర్కొన్న ఆయన, శ్రీసిటీకి మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలకు ఈ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శ్రీ రామచంద్రా ఆసుపత్రిచే ఈ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యం అందుతాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. శ్రీసిటీలో గత మూడేళ్లుగా కావేరి ఆసుపత్రి వారు వైద్య సేవలు అందిస్తున్నారు. రానున్న అక్టోబరు 22వ తేదీ నుంచి శ్రీరామచంద్ర ఆసుపత్రి పర్యవేక్షణలో ఇది కొనసాగుతుంది. శ్రీసిటీ ప్రాంతవాసుల ఆరోగ్య అవసరాల మేరకు ప్రైమరీ కేర్, ప్రివెంటివ్ కేర్, ఆక్యుపేషనల్ హెల్త్, పీరియాడిక్ హెల్త్ క్యాంపులు, ఆన్-సైట్ వెల్నెస్ ప్రోగ్రామ్‌లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్, మెడికల్ ఎక్స్‌పర్ట్స్‌తో వీడియో కన్సల్టేషన్‌లు, ఫార్మసీ సేవలు మరిన్ని సమగ్రమైన వైద్య సేవలను వీరు అందిస్తారు. శ్రీరామచంద్ర గ్రూప్ చెన్నైలో అత్యాధునిక ఆసుపత్రితో పాటు అత్యుత్తమ వైద్య కళాశాలలు, ప్రపంచ స్థాయి పరిశోధనా కేంద్రాన్ని నిర్వహిస్తోంది.

దశాబ్దాల జవునిపల్లి రోడ్డు సమస్య తీరింది

విశాలాంధ్ర - వి. కోట: మండలంలోని జవునిపల్లి పంచాయతీ కేంద్రానికి సరైన రోడ్డు సౌకర్యం లేక దశాబ్దాల తరబడి గ్రామస్తులే కాక ఎగువపల్లి, దొమ్మరి మిట్ట, కె. నక్కనపల్లి పై ఇటు వి. కోటకు అటు కర్నాటకకు వెళ్లే దారి లో ప్రయాణ సమయంలో అనేక అవస్థలకు గురయ్యేవారు. ఎట్టకేలకు శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ ఆదేశాలతో నూతన సిసి రోడ్డు మంజూరు కు నోచుకోగా ఎంపీపీ యువరాజ్ గురువారం స్థాని ప్రజా ప్రతినిధులతో కలసి మదనపల్లె - కృష్ణగిరి జాతీయ రహదారిపై వి. కోట - పలమనేరు రోడ్డు నుండి జవునిపల్లి తారు రోడ్డుకు అనుసంధానం చేస్తూ నూతన సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ చలపతి, ఎంపీటీసీ శివరంజని ఆనంద్, , వైస్ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, బాలకృష్ణ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు కేసులో కండీషన్ బెయిల్ రద్దుపై తెదేపా హర్షం

విశాలాంధ్ర - వి. కోట: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటనలో రెండు నెలల క్రితం చోటుచేసుకున్న గొడవలు సంఘటనలో అప్పట్లో వి. కోట వి. కోట మండలానికి చెందిన 8 మందిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. కాగా హైకోర్టు 8 మందికి కండీషన్ బెయిలు రద్దు చేసి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈ విషయమై మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పూల మాలలు వేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఈశ్వర్, ధీరజ్, సతీష్, రామ్మూర్తి ఆచారి, ఉమర్, ముకుంద నాయుడు, గౌస్ పీర్, మురుగేష్, తదితరులు పాల్గొన్నారు.

మూషిక వాహనంపై వినాయకుని వైభవం

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి మూషిక వాహనంపై శ్రీ వినాయక స్వామి వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ ఉత్సవ ఉభయ దారులు అయిన కానిపాకం, తిరువనంపల్లి, అగరంపల్లి, కాణిపాకపట్నం, వడ్రాంపల్లి, కొత్తపల్లె, చిన్నకాంపల్లి గ్రామాదుల విశ్వకర్మ వంశస్థులు గురువారం ఉదయం స్వామివారి మూలవిరాట్ కు అభిషేకం నిర్వహించారు. అనంతరం రంగురంగుల విద్యుత్ దీపాలతో వివిధ రకాల పరిమళ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కాణిపాకం పురవీధుల్లో మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి అన్వేటి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన మూషిక వాహనంపై ఉంచి వేద పండితుల మంత్రఘోష నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, ఈ ఈ వెంకటనారాయణ,ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పరివేక్షికులు కోదండపాణి, శ్రీధర్ బాబు, రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, అర్చకులు వేదపనిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గుడిపాలలో ప్రత్యేక స్పందన: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణ లో భాగంగా శుక్రవారం గుడిపాల మండల ఎంపిడిఓ కార్యాలయం లో ఉ.10.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల,గ్రామస్థాయి అధికారులుమరియు ప్రజా ప్రతి నిధులు వరకు సంబంధితమండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్య క్రమం లో భాగ స్వాములు కావాలని తెలిపారు.

వ్యవసాయ కార్మిక రాష్ట్ర సభలను విజయవంతం చేయాలి

మహాసభల వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించిన పెంచలయ్య, నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలకు గ్రామీణ వ్యవసాయ పేదలు కూలీలు పెద్ద ఎత్తున బాపట్లకు తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు గురువారం చిత్తూరు స్థానిక గాంధీ విగ్రహం సర్కిల్ లో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన్నం పెంచలయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవులకు అండగా ఎర్రజెండా ఎప్పుడూ ఉంటుందని ఈ దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలందరికీ భూ పంపిణీ చేయాలని గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు సంబంధించిన అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత వ్యవసాయ కార్మిక సంఘందే నని తెలిపారు అదే తరహాలో ప్రతి గ్రామీణ వ్యవసాయ కూలికి కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసుల మేరకు రెండు ఎకరాల భూ పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఇల్లు లేని పేదలందరికీ ఐదు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని పోరాటం చేస్తున్న విషయము విదితమే నన్నారు. కానీ ఈనాటి వై యస్ ఆర్ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో 1 సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇచ్చి చేయి దులుపుకోవడం బాధాకరమన్నారు. ఈ తరుణంలో ఈ నెల 25, 26, 27 తేదీలలో బాపట్ల లో జరిగే 22వ రాష్ట్ర మహాసభలకు గ్రామీణ పేదలు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 25వ తేది జరిగే కూలిదండు మహా ప్రదర్శన లో పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మార్కండేయులు , ఉపాధ్యక్షులు యస్ గుర్రప్ప , సీపీఐ నగర కార్యదర్శి గోపినాథ్ , సీనియర్ నాయకుడు మణి , టీ బి శ్రీనివాసులు, పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శంగా ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్నికల ప్రకియ లో తహసీల్దార్ మొదలు బిఎల్ఓ ల వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనల పై పూర్తి అవగాహన పెంచు కోవాల్సిన అవసరం ఎంతైనా కలదని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లాలో ని ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు,బి ఎల్ ఓ లతో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024కుసంబంధించిన అంశాలపై సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకుపారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీ లో మండల స్థాయిలో తహసీల్దార్లు ప్రధాన భూమిక పోషించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా తయారీ లో భాగంగా ఇప్పటి వరకు చేరికలు, తొలగింపులకు సంబంధించి అందిన క్లైయిమ్ లలో ప్రతి క్లైయిమ్ ను తహసీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లను బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ల వారీగా తొలగించు ప్రక్రియ లో అందుకు సంబంధించి సంబంధిత డాక్యుమెంట్లు ఉన్నది లేనిది మరొక మారు సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రకియ లో భాగంగా మండల స్థాయిలో తహసీల్దార్లు, డిటి/ఆర్ఐ/సీనియర్ అసిస్టెంట్, బిఎల్ఓలు ఎన్నికల నియమావళికి సంబంధించి ప్రతి అంశంపై అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. వీరి తో పాటు ఎంఈఓలు, సర్వేయర్,డిజిటల్ అసిస్టెంట్లతో మండల స్థాయి బృందాలు, ఇదే విధంగా నియోజక వర్గ స్థాయిలో కూడా బృందాలు ఏర్పాటు కావాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు ఉన్న యువత తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు స్వీప్ యాక్టివిటీని ఇంజనీరింగ్ ,డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు.. ఈ సమావేశంలో ఓటర్ల జాబితాలో చేరికలు, తొలగింపు, షిఫ్టెడ్, డెత్ తదితర అంశాలకు సంబంధించి మరియు పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్ తదితర అంశాలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిమధుసూదన్ రెడ్డి, పలమనేరు ఆర్డిఓ శివయ్య కలెక్టరేట్ ఏవో కులశేఖర్, ఎలక్షన్స్ సెల్ సూపరిండెంట్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం టిడిపి రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : నారా చంద్రబాబు నాయుడుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం 9వ రోజు గురువారం కార్వేర్ మండలం నుండి ముస్లిం మైనారిటీ నాయకులు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు నౌషాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె సందాని, మండల మైనారిటీ అధ్యక్షులు శబీర్, శ్రీరంగరాజపురం మైనార్టీ అధ్యక్షులు అబ్బాన్, యుజాబ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు జగన్నాథం,జిడి నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, తిరుమల నాద్,మాజీ సర్పంచ్ సోమశేఖర్, యాదవ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి, శ్రీ రంగరాజపురం మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిరంజన్ రెడ్డి,జీవన్ రెడ్డి,హేమాద్రి యాదవ్,జనార్ధన్ నాయుడు,భగవతి రెడ్డి, దాము, చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దేశమంటే మనుషులోయ్.. దేశమంటే మట్టికాదు

విశాలాంధ్ర-కార్వేటినగరం: దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్ అన్న గురుజాడ అప్పారావు మాటలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు తెలిపారు. గురువారం తెలుగు గద్య తిక్కనగా పేరు గాంచిన గురుజాడ అప్పారావు జయంతి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురుజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు అధ్యాపకులు మాట్లాడుతూ గురుజాడ అప్పారావు చేసిన సమాజ సేవలను కొనియాడారు. అలాగే ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ కన్యాశుల్కం, నాటకంతో స్త్రీల హక్కుల గురించి ఆనాడే సమాజానికి గుర్తు చేశారు. సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన వారిలో గురుజాడ ప్రథముడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సీఎన్ లత, జోగిప్రసాద్,కార్తీక్, లావణ్య, జేకేసీ మెంటర్ లోకేశ్వర్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాల ప్రవేశలకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణములో ఈ విద్యా సంవత్సరం(2023-24) నుండి నూతనంగా ప్రారంభం కానున్న మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల లో 5,6, 7 తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, పాఠశాలలో చేరే బాలికలు 7842790588 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

ప్రభుత్వం మొల్ల జయంతిని పండుగగా గుర్తించడం హర్షణీయం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- రామాయణాన్ని తెలుగులో మొట్టమొదటి సారిగా రచించిన కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను మార్చి 13వ తేది ప్రభుత్వం ద్వారా జరుపుకునే అవకాశం కల్పించడం హర్షణీయమని జిల్లా శాలివాహన కుమ్మరి సంక్షేమ కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో గురువారం జరిగిన శాలివాహన సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొల్ల జయంతి వేడుకలను ప్రభుత్వం ద్వారా జరుపుకునే అవకాశం కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ,రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముడిపడి పురుషోత్తం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు చంద్రబాబు, వేణు గోపాల్ సి.శీతారమయ్య సి.సురేష్ కుమార్,యోగానంద, కిషోర్ పాల్గొన్నారు.

బాధ్యత లు స్వీకరించిన లక్ష్మీదేవి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ఈఓ పిఆర్‌డి పోస్టులో గల అధికారి ని ప్రభుత్వం బదిలీ చేయడంతో ఇన్ని రోజులు ఇంచార్జి పాలన లో సాగింది. ప్రజా ప్రతినిధులు పై అధికారులు దృష్టి కి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి గంగవరం మండలం లో ఈ ఓ పి ఆర్ డి గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీదేవి ని సోమల మండలంనకు బదిలీ చేశారు. ఈ క్రమం లో గురువారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో పై అధికారులు సూచనల తో తన విధులు నిర్వహిస్తామని తెలిపారు.

తెలుగువారి వెలుగు జాడ గురుజాడ

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగువారి వెలుగు జాడ గురుజాడ అప్పారావు అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాదం నాయుడు అన్నారు. గురువారం గురుజాడ 161వ జయంతిని పురస్కరించుకొని కళామందిరంలో గురజాడ సాహిత్యం పైసదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో ఏ దేశానికైనా జాతీయ గీతంగా ఉంచుకోదగినది గురుజాడ రాసిన దేశభక్తిగేయం అన్నారు. పూర్ణమ్మ,కన్యక,కన్యాశుల్కం, కొండుబట్టీయం, ముత్యాల సరాలు, దించులంగురు, దిద్దు బొట్టు,లాంటి రచనలు ఎప్పటికీ నిలిచి ఉంటా యన్నారు. పిల్లలకు గురుజాడ రచనలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, జెటి డి, ఫౌండేషన్ నిర్వాహకులు ధనం జయ, చంద్రశేఖరయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

తెలుగు సాహితీ వెలుగు గురజాడ అప్పారావు

విశాలాంధ్ర -పాకాల : తెలుగు సాహిత్యాన్ని రాజులు, రాజస్థానాల నుండి సామాన్య ప్రజల బాట పట్టించిన గొప్ప తెలుగు సాహితీ వెలుగు గురజాడ అప్పారావు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోహిద్దీన్ భాష తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాష మాట్లాడుతూ బాల్య వివాహాలు ,మూఢనమ్మకాలు, వితంతు వివాహాలు, కుల వ్యవస్థ వంటి విషయాలను సాహిత్యం ఆయుధంగా చేసుకుని పోరాడిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అప్పారావు అని తెలిపారు. తెలుగు అధ్యాపకులు ఈశ్వర బాబు గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం రచనా నేపథ్యం ,విశిష్టత , ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్ కుమార్, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జలకళ పథకం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలో మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వైఎస్ఆర్ జలకళ పథకంలో సోమల పంచాయతీలో ఎస్ జగన్ మోహన్ బోర్ మోటార్, స్టాటర్, పైప్, కేబుల్ వైరు. జలకళా పథకం ద్వారా లబ్ధిదారునికి ఈరోజు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ప్రజా ప్రతినిధులు మరియు అధికారు లు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీపీ ఈశ్వరయ్య, అరుణ నాగేశ్వరావు, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సోమల పంచాయతీ రాజేశ్వరి రమణ సర్పంచ్,ఎంపిడిఓ నాగరాజ, లక్ష్మీదేవి, దినకర్ బాబు, రెడ్డెప్ప, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామపంచాయతీ కరీంల్లాబాద్ కు చెందిన అప్సన , అబ్దుల్లాలకు చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లి కానుకను పంపిణీ చేశారు. గత కొంతకాలంగాచంద్రగిరి నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకునే వధూవరులకు తన సొంత నిధులతో ఎమ్మెల్యే పెళ్లి కానుకలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లపూసలు, నూతన వస్త్రాలు , వెండి మెట్టెలు ను ఎమ్మెల్యే పంపారు. వీటిని మండల వైకాపా బిసి సెల్ అధ్యక్షుడు మధుబాబు వధూవరుల శుక్రవారం కి వెళ్లి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేఖ , వైకాపా నాయకులు మురళీకృష్ణ, సుధాకర్ కాముడు ,చంద్రశేఖర్ , నిత్యానందం ,అంతోని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర- పలమనేరు: పట్టణంలోని ఎంపీపీ పాఠశాల లక్ష్మీ నగర్ కాలనీలో గురువారం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు సేవా రత్న శ్రీపురం సీతారామయ్య, సేవా కార్యకర్త మధు మోహన్ రావు సంయుక్త ఆధ్వర్యంలో 51 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్సిల్స్ ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో వంట చేసే వారికి వంట సామాగ్రి పాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జయంతి పాల్గొన్నారు.

పార్వతీ పుత్రునికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-కార్వేటినగరం: చవితి వేడుకలను పురస్కరిం చుకుని కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలి, శివాలయం వీధిల్లో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా శివాలయం వీధిలో ఉన్న గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టి యువత ఆధ్వర్యంలో ఐదు వందల మందికి అన్నదానం. చేపట్టారు. అలాగే ఐదవ రోజు స్వామివారి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు చవిత నిర్వాహకులు తెలిపారు. ఈ ఎంపీపీ లతబాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

బిక్షాటన చేసిన డేయిరి కార్మికులు

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా చిత్తూరు విజయ డేయిరి కార్మికులు ఆందోళన చేస్తున్న అధికారులు స్పందించకపోవడంతో గురువారం నగరంలో బిచ్చటన చేశారు. గతంలో మూసివేసిన ఈ సహకార విజయ డే యిరిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థకు అప్పజెప్పింది. అయితే గతంలో పనిచేసిన కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇతర బకాయిలను చెల్లిస్తామని అధికారుల హామీ ఇచ్చిన స్పందించుకోవడంతో వారం రోజులుగా కార్మికులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం కార్మికులు బిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ వేతనాలు తో పాటు బకాయిలు చెల్లించాలని, కార్మికుల కుటుంబాల్లో అర్హులైన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

పిఇఎస్ మెడికల్ ఆసుపత్రి వైద్యులచే ఆయుష్మాన్ భవ ఉచిత వైద్యం

విశాలాంధ్ర - వి. కోట: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు తీసుకొచ్చిన ఆయుష్మాన్ భవ పథకం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కుప్పం లోని పిఇఎస్ మెడికల్ ఆసుపత్రి వైద్యుల చే ఉచిత వైద్య మేళ నిర్వహించారు. వైద్య మేళా లో సుమారు 426 మందికి జనరల్ మెడిసిన్, సర్జరీ, చిన్న పిల్లల వ్యాధులు, గొంతు, చెవి, ముక్కు, ఎముకలు, కళ్ల వ్యాధులకు పరీక్షలు, అలాగే వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం తీసుకొచ్చిన ఆయుష్మాన్ భవ కార్యక్రమం ప్రతి వారం అంటే నెలలో నాలుగు సార్లు ఉంటుందని ఒక్కొక్క వారం కొన్ని కొన్ని వ్యాధులకు ఆయా వ్యాధుల నిపుణులైన వైద్యుల ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మళ్లీ ఇదే నెలలో 25 వ తేది సోమవారం ఆయుష్మాన్ భవ వైద్య మేళ జరుగుతుందని ఉచిత వైద్య సదుపాయాన్ని మండల ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల వైద్యులు కేశువులు, ప్రవీణ్, మురళి, కిజియారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్రీయ సేవాసమితి చొరవతో మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం గురువారం మండల పరిధిలోని డీఎం పురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. ఈ సందర్భంగా రాస్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చెన్నైవారి సహకారం ఏర్పాటు చేసి ఉచితం వైద్యపరీక్షలకు 160 మంది హజరైయ్యారని వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో 18 మందికి కంటి ఆఫరేషన్ అవసరమని గుర్తించి వారికి చైన్నైలోని శంకర్ నేత్రాలయ ఆస్పత్రిలో ఆఫరేషన్ చేయడానికి అన్ని సౌకర్యాలతో తరలించడం జరిగిందన్నారు. కంటి చూపు తగ్గిన వారు ఆలస్యం చేయకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఆనంతరం మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయాదవ్ మాట్లాడుతూ రాస్ కార్యక్రమాలు ఆదర్శవంతని, వారు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాస్ అధికారులు నాగరాజు, రవి, ప్రకాష్, భారతి, సుజాత, గౌరి, మునివేలు పలువురు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర-పలమనేరు: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ విభాగాల ఆధ్వర్యంలో పలమనేరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి బజారు వీధి, జవిలివిధి మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని, చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దారుణమని విమర్శలు గుప్పించారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గ్యాస్ నాగరాజు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖాజాపీర్, గంగవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల పట్టణ ,గంగవరం నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

శివయ్య సేవలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. పన్నీరు సెల్వం మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అదేవిధంగా రుద్రాభిషేకం చేసుకున్నారు. పూజల అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సతీష్ మాలిక్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, వేద పండితులు శివప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడామైదానంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.రమణయ్య గురువారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయి లో హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ కోసం ఈనెల 25వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని మండలాల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని సుమారు 350 నుండి 450 మంది క్రీడాకారులు హాజరుకానున్నారు, క్రీడల పర్యవేక్షణకై వ్యాయామ ఉపాధ్యాయులు సుమారు 50 నుండి 75 మంది పాల్గొంటారన్నారు,ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 29వ తేదీన తెనాలిలో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొనటకు ఎంపిక చేస్తారు.

రాములవారి ఆలయానికి విరాళం అందించిన తిరుచానూరు సర్పంచ్

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టుపంచాయతీ పాతూరులో జరుగుతున్న రాములవారి గుడి కుంబాభిషేకంలో గురువారం తిరుచానూరు గ్రామ సర్పంచ్ కె రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.గుడికి విరాళంగా 50000/- రూపాయల నగదు ను గ్రామస్తులకి తిరుచానూరు సర్పంచ్ కె. రామచంద్రా రెడ్డి అందజేశారు.ముందుగా తిరుచానూరు సర్పంచ్ రామచంద్రా రెడ్డికి పాతూరు గ్రామ ప్రజలు,అభిమానులు,వైసిపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపట్టు ఎంపిటిసి బి. యోగనందరెడ్డి,ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్ రెడ్డి,స్థానిక వైసిపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

శ్రీకాళహస్తిలో ముస్లిం నేతల రిలే దీక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ పార్టీ ముస్లిం మైనార్టీ నేతలు డిమాండు చేశారు. టీడీపీ ముస్లిం మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం నేతలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి జగన్ కుట్రతో తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. జగన్ ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. స్కిల్ డెవలప్ మెంటులో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఐఏఎస్ అధికారులే చెబుతున్నప్పటికీ జగన్ ప్రభుత్వం మాత్రం చంద్రబాబుపై కేసు బనాయించడం ఎంతవరకు న్యాయమన్నారు. ప్రజలందరూ చంద్రబాబుకు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, మైనారిటీ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జిలానీ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు షఫీ, మైనారిటీ నాయకులు మస్తాన్, కరీం, అస్మత్, మీర్జా, ఖాదర్, సునీమా, ప్రతాప్ రెడ్డి, కంఠా రమేష్, గోపినాథ్, సుబ్బయ్య, శ్రీనివాసులు రెడ్డి, కాసరం రమేష్, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సాధనవారిపాలెం ప్రజలకు తీరిన రహదారి కష్టాలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : బి.ఎన్ కండ్రిగ -సూళ్లూరుపేట రహదారి నుంచి సాధనవారిపాలెం గ్రామానికి వెళ్ళే రహదారి దశాబ్దాల కాలంగా అడుగడుగున గుంతలతో వర్షాలకు రొచ్చురొచ్చుగా మారి ప్రజల రాకపోకలకు నిత్యం నరక ప్రాయంగా మారింది గ్రామస్తుల విన్నపం మేరకు ఇటీవల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రహదారిని పరిశీలించి తొలుత మరమ్మతులు చేపట్టిన అనంతరం తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు గత రెండు రోజులుగా రహదారి మరమ్మతులు పనులు వేగంగా సాగుతున్నాయి. రహదారిలో గుంతలని పూడ్చి జెసిబితో చదును చేస్తున్నారు. సాధనవారిపాలెం రహదారికి ఎట్టకేలకు గ్రావెల్ మట్టితో మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంచేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.

టైలరింగ్ ట్రైనింగ్ ను పరిశీలించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న టైలరింగ్ ట్రైనింగ్ యూనిట్ ని ఫస్ట్ క్లాస్ అడిషనల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అనూష తమ పరిధిలోని లీగల్ సర్వీస్ కాంప్ లో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ సమాజంలో ఏ విభాగంలో ఎలా వ్యక్తులకు ఉపయోగ పడుతుందో పరీక్షించేందుకు విచ్చేసారు.క్లబ్ అధ్యక్షులు ఆట్రంబాకం దశరథ రెడ్డి కార్యదర్శి ముంజులూరు వినయసాగర్ సాదర పూర్వకంగా ఆహ్వానించారు. అనూష న్యాయవాది సభ్యులు శ్రీరాములు యాదవ్ ఆహ్వానం మేర విచ్చేయగా మరో న్యాయవాది సభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి క్లబ్ సమాజ సేవాకార్యక్రమాలను గత 32 సంవత్సరాలుగా ఏవిధముగా సేవలనందించారో తెలియచేశారు. అనూష రోటరీ సేవాకార్యక్రమాలను కొనియాడుతూ క్లబ్ టైలరింగ్ ట్రైనింగ్ యూనిట్లో స్త్రీలు కొన్నివందలమంది ఇక్కడా తర్ఫీదు పొంది అధికులు ఉద్యోగాలు సంపాదించుకోగా మరికొంతమంది స్వయం ఉపాధి పొందటం తెలుసుకొని క్లబ్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ తో బాటు న్యాయ వాదులు కోర్టు సిబ్బంది ,న్యాయవాదులు ఆలపాటి బాలాజీ, ప్రసాదులతో పాటు సభ్యులు తన్నీరు శేషగిరి రావు,అలవల సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రుద్రాక్ష చెట్లకు పూజలు

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంకు రుద్రాక్షమాల బహుకరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తమిళనాడు మాజీ ముఖ్య మంత్రి పన్నీరు సెల్వంకి శ్రీకాళహస్తి హెూటల్ ఎంజీఎం గ్రాండ్ నందు ఉన్న రుద్రాక్ష చెట్లకు ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు కుమారుడు గుడ్లూరు మయూర్, గుడ్లూరు చెంచు రామానాయుడు(92)కలిసి వారికి ఆ చెట్లలో పండిన రుద్రాక్షలను మాలగా చేసి బహుకరించారు. ఈ సందర్భంగా తమిళనాడు మాజీ ముఖ్య మంత్రివర్యులు ఓ.పన్నీరు సెల్వం గుడ్లూరు మయూర్ తాతగారైన గుడ్లూరు చెంచు రామానాయుడు వారికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం హాస్పిటల్ నిర్మించి చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఆరోగ్య సేవలు అందిస్తున్నందుకు, చిన్న వయసులో ఎంజీఎం గ్రూప్ సంస్థలన్నీటికి బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు గుడ్లూరు మయూర్ ని ప్రశంసించారు. అనంతరం ప్రోటోకాల్ ప్రకారం తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం కి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం ఏర్పాట్లు ప్రభుత్వం తరఫున జరిగాయి. ఈ కార్యక్రమంలో తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం, ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లు మల్లికార్జున నాయుడు, గుడ్లూరు మయూర్, మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచురామానాయుడు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపే అదనపు విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి

27న వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాని జయప్రదం చేయండి
ప్రజలకు పెను భారంగా మారిన విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి -విద్యుత్ ఉద్యమంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం.
స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి - వామపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి : ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించకపోతే విద్యుత్ ఉద్యమంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద దింపుతామని వామపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు . గురువారం ఉదయం 10 గంటలకి తిరుపతి బైరాగి పట్టేడి గంధమనేని శివయ్య భవన్లో వామ పక్ష పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారం రాకముందు చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో ప్రజలపై భారం మోపుతున్నారని నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇస్తానని ప్రకటించారని అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ కాలంలోనే 11 సార్లు పెంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనిని తెలపారు. మే నెలలో వచ్చిన బిల్లులు మాత్రమే ఒక్కొక్క ఇంటికి 500కు పైగా అదనంగా బిల్లు వేసారని దీనివలన ప్రజలపై భారం మోపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రజలపై భారం మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తగ్గించుకోకపోతే బషీరాబాద్ తరహాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను వైసీపీ ప్రభుత్వం అత్యంత ఉత్సాహంతో వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం రైతు మోటార్లకు మీటర్ల బిగించడానికి ఆదాని కి దారా దత్తం చేశారని కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్న రైతుల నుంచి అత్యధికంగా వ్యతిరేకత వస్తున్న తరుణంలో బిజెపి కనుకూలంగా ఉన్న రాష్ట్రాలలో ఇప్పుడు ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఇది కూడా ఆదాని సమస్త కే వొప్ప చెప్పారని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుండి బయటపడడానికి అత్యుత్సాహంతో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వాపోయారు. స్మార్ట్ మీటర్లు వలన భారీ దోపిడీ జరుగుతుందని దీనివలన విద్యుత్ వినియోగదారులపై అధిక భారాలు మోపే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల తక్షణమే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ను పెట్టే విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు అందుకోసం ఈనెల 27వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసి వైసీపీ ప్రభుత్వానికి విద్యుత్ షాక్ తెప్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, సిపిఎం నగర కార్యదర్శి సుబ్రమణ్యం, జయ చంద్ర , నగర కార్యవర్గ నగర కార్యవర్గ సభ్యులు ఎన్.డి.రవి, కేవై రాజా , ఎన్ శ్రీరాములు, రామకృష్ణ, పద్మనాభ రెడ్డి, రత్నమ్మ, బాలయ్య మంజుల, నవీన్, కే సురేష్, ప్రమీల, ఏపీ బాల,పూర్ణ, సాయి లక్ష్మి , మాధవ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న జామ, మామిడి ,నిమ్మ తోటలు

అధికారులు స్పందించాలని రైతుల వేడుకోలు

విశాలాంధ్ర -చిల్లకూరు: తోణుకుమాల గ్రామ రైతు చల్లా వేంకటేశ్వర్లు , తన పట్టా భూమి లో అక్రమంగా రమేష్ రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ప్రవేశించి సోలార్ వ్యవస్థ ను అపహరించి పైపులైన్లు ధ్వంసం చేసి బండ్ల బాటను అడ్డగించడంతో పాటు వాగు ను పూడ్చి ఇబ్బందులకు గురి చేయడంతో జూలై 17 ఒక సారి ఆగస్టు 21 మరోసారి చిల్లకూరు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తన తోటలోని నిమ్మ, మామిడి మరియు జామ చెట్లు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. తిరిగి మరలా గురువారం ఎస్ ఐ అంజిరెడ్డి కి విషయం తెలిపి తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని తెలిపారు.

కల్పవృక్ష వాహనసేవలో కళావైభవం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాబృందాలు చక్కటి ప్రదర్శనలు ఇచ్చాయి. హైదరాబాదుకు చెందిన సంతోశ్ బృందం పేర్ని నృత్యం, తిరుపతికి చెందన సుకన్య బృందం కృష్ణ తులాభారం, తెలంగాణకు చెందిన సి.హెచ్.ప్రశాంత్ బృందం ఒగ్గుడోలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, చెన్నైకి చెందిన భారత్ కళా అకాడమీ గజ్జెనృత్యం, తెలంగాణ రాష్ట్రం జనగాం కు చెందిన పి.శ్రీనివాస్ బృందం డప్పు వాయిద్యం, ఇ. మహేశ్వరి బృందం ఘట విన్యాసం, బి.కవిత బృందం బోనాల నృత్య రూపకం, లంబాడి నృత్యం, విశాఖపట్నంకు చెందిన ఎన్.రాగబుజ్జి బృందం కోలాటం, కె.సునీత బృందం లెజిమ్ వాయిద్యం భక్తులను అలరించాయి. మొత్తం 10 కళాబృందాల్లో 226 మంది కళాకారులు పాల్గొన్నారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజగోపాల రావు, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర - గూడూరు : అమరావతిలో అసెంబ్లీ సమావేశాలకు తొలిరోజు గురువారం గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సమావేశాలలో స్థానిక సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు.

ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- చిల్లకూరు : తూర్పు కనుపూరు లోని ముత్యాలమ్మ దేవస్థానంలో గురువారం భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు లు ఆలయ అధికారి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో, ఆలయ దర్మకర్తల మండలి ఛేర్మన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి సమక్షంలో జరపగా రెండు నెలల కాలంలో 9 లక్షల 37 వేల 818 రూపాయల నగదు రావడం జరిగింది అని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. ఆలయ సిబ్బంది, ట్రస్ట్ బోర్డు సభ్యులు చిన్నబ్బాయి చంద్రారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను చాటాలి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర స్థాయి పోటీల్లో గూడూరు క్రీడాకారుల ప్రతిభను చాటి మంచి పేరు తీసుకురావాలని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పిలుపునిచ్చారు.గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కింద ఎస్జీఎఫ్ నియోజకవర్గ కమిటీ అధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన క్రీడాపోటీల్లో ఆమెతోపాటు ఆర్డీఓ కిరణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎం.ఈ.వో కాంచన, క్రీడల నిర్వహణ కార్యదర్శి శివకుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యం,ఉప విద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి, ప్రదానోపాధ్యాయులు రవూఫ్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

-కమిషనరు రమేష్ బాబు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు కోరారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘ పరిధిలోని కొండమిట్ట వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో గురువారం కమిషనరు రమేష్ బాబు ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... మనం ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలం ఆరంభమైనందున వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలన్నారు. సచివాలయ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ప్రతి ఇంటిలో "ఫ్రై డే - డ్రై డే" నిర్వర్తించాలన్నారు. శానిటరీ విభాగం అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ వి. సాయి సింధు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఇ. శ్రీనివాసులు, బాలక్రిష్ణ, పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ పాఠశాలలో విద్యార్థులే కార్మికులు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని వెంగమాంబ పురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులే కార్మికులుగా పనిచేస్తూ గురువారం విలేకరుల కంటపడ్డారు. పాఠశాల ఉపాధ్యాయులకు ఏ పని చేయాలన్నా విద్యార్థుల చేత చేయించుకుంటారని ఆరోపణలు అధికంగా ఉన్నాయి 9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు చేత సైకిల్ మీద ఊరులో ఉన్న మినరల్ వాటర్ 20 లీటర్లు వాటర్ క్యాన్లు ఎత్తుకొని వస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ఎవరు మా బిడ్డలకు దిక్కని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ పాఠశాలలో సిబ్బంది ఎవరికి వారే యమునా తీరే అనే తీరులో ఉన్నారు. ప్రధానోపాధ్యాయురాలికి జిల్లా పరిషత్ ఉన్నత విధి విధానాలపై అవగాహన లేకపోవడంతో ఓ ఉపాధ్యాయుడు చక్రం తిప్పుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఎస్‌విఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి :తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి ఆర్ షాపింగ్ మాల్ను తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. స్థానిక తీర్థకట్ట వీధిలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.. మగువలను ఆకర్షించే సరి కొత్త డిజైన్లతో, అన్ని రకాల శారీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి అన్నారు. పెద్దలకి పిల్లలకి ఆకర్షణీయమైన సరికొత్తవి, అందరం మెచ్చే వస్త్రాలు లభిస్తాయన్నారు. నగర వాసులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షాపింగ్ మాల్ యజమానులు కేథారు, బద్రీనాథ్ మాట్లాడుతూ సందర్భంగా ప్రత్యేక తగ్గింపు ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరు శారీలు రూ. 550కే, కంచి పట్టు చీరలు కంచి ధరలకే, రూ.499 లెనిన్ కాటన్ శారీ రూ. 219కే, 656 రూపాయల క్యాట్ లక్ శారీ, 950 రూపాయల వెంకటగిరి శారీ రూ. 499, 1356 రూపాయల బంగ్లాదేశ్ కాటన్ శారీ రూ.599 కే, 2396 రూపాయల కుప్పడం పట్టు శారీ రూ.899, 3299 పోచంపల్లి ఇక్కత్ శారి రూ. 1299, 4899 రూపాయల ఉప్పాద పట్టు శారీ రూ.1899, 6895 రూపాయల స్పెషల్ పట్టు శారీ రూ.1399కే అందుబాటులో ఉంచామన్నారు వీటితోపాటు గాగ్రాన్ లెహంగాస్ చుడిదార్స్ ఆఫ్ సారీస్ టాప్ లెగ్గిన్స్ పటేల్ డ్రెస్సెస్ డ్రెస్ మెటీరియల్స్ నైటీలు నైట్ డ్రెస్సులు ఇన్నర్ వేర్స్ అన్ని లేటెస్ట్ మోడల్స్, పురుషులకు సంబంధించిన ఫార్మల్ షర్ట్స్ ఫార్మల్ పాయింట్స్ జీన్స్ టీషర్ట్స్ కొత్త పైజామాస్ దోతీలు పట్టు పంచలు, ఇన్నర్ వేర్స్ అన్ని రకాలు ఇక్కడ లభిస్తాయి అన్నారు. హెూల్ సేల్ ధరలకే వస్త్రాలు అందించడం మా ప్రత్యేకత అని తెలిపారు. లక్కీ టిప్ ద్వారా పట్టుచీర గెలుచుకునే అవకాశం కల్పించామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, షాపింగ్ మాల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చెన్నై-తిరుపతి నేషనల్ హైవే దిగ్బందం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని ఎస్సీ వర్గీకరణ బిల్లు కు చట్టబద్ధత కల్పించాలి అనే అంశంపై నగిరి నియోజకవర్గం ఎం ఎస్ పి ఇంచార్జ్ వావిళ్ళ శివయ్య మాదిగ పునపాక మునివేల్ ఆధ్వర్యంలో చెన్నై తిరుపతి హైవే రోడ్డు దిగ్బంధనం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శివయ్య మాదిగ మాట్లాడుతూ ఈ శీతాకాల ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కల్పించి పార్లమెంటులో వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రాస్తారోకులు హైవే రోడ్లు నిర్బంధించడం కలెక్టరేట్లను ముట్టడించడం జరుగుతుందని వావిళ్ళ శివయ్య మాదిగ మాట్లాడారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తప్పకుండా పార్లమెంట్లో అమలు చేయాలని లేదంటే ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృత రూపంగా చేస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ ఎంఎస్ పి తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక ఆమరనాథ్ వడ్డెర ఎం ఎస్ పి కో కన్వీనర్ పులిగుంట్ల గోపి వడమాల పేట మండల ఎం.ఎస్.పి అధ్యక్షుడు వెంకట హరిప్రసాద్ మాదిగ ఉపాధ్యక్షులు గోవిందరాజుల మాదిగ ప్రధాన కార్యదర్శి తులసి రామ్ మాదిగ పరుశురాం నాగరాజు చంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు

నాగరాణి మృతికి సిపిఐ నాయకుల సంతాపం

విశాలాంధ్ర - తిరుపతి: జిల్లా సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు, మిడ్ డే మీల్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాణి అనారోగ్యంతో ఈరోజు ఉదయం 3 గంటలకి తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. నాగరాణి మృతి పార్టీకి ప్రజా సంఘాలకు తీరని లోటు అని సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శ వర్గసభ్యులు పి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి సంతాపం తెలియజేశారు.

ఆకట్టుకుంటున్న అష్ట లక్ష్మీ దేవతలు

- సెల్ఫీలు తీసుకుని భక్తితో నమస్కరిస్తున్న మహిళలు



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అష్ట లక్ష్మీ దేవతలు భక్తులను ఆకర్షిస్తోంది. స్వామి వారి వాహన సేవలో పాల్గొన్న తర్వాత భక్తులు ఆలయం ముందు ఏర్పాటు చేసిన నెమలిపింఛ వినాయకుడు, యంత్ర వినాయకుడు, అష్ట లక్ష్మీ దేవతలను తిలకించి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. పలువురు భక్తులు అష్ట లక్ష్మీ దేవతల ముందు నిలుచుని సెల్ఫీలు తీసుకుంటుండగా మరికొంత మంది భక్తితో నమస్కరిస్తున్నారు.

వరసిద్ధునికి ముక్కంటి సారె

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం శ్రీకాళహ స్తీశ్వర ఆలయం తరపున సారె సమర్పించారు. వరసిద్ధుని బ్రహ్మోత్సవాల సమయంలో కొన్నేళ్లుగా ముక్కంటి ఆలయం తరపున సారె సమర్పిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా సారె సమర్పించారు. ముక్కంటి ఆలయం తరపున తీసుకెళ్లిన సారెను కాణిపాకం ఆలయం వారు సాంప్రబద్ధంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, ఏఈవో ధనపాల్, ఆలయ తనిఖీదారులు హరిబాబుయాదవ్, సుబ్రహ్మణ్యం, ఆలయ ప్రధాన అర్చకలు కరుణాకర గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

'జీపీఎస్ మా కొద్దు'

శ్రీకాళహస్తిలో ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జీపీఎస్) మాకొద్దు అంటూ శ్రీకాళహస్తిలో గురువారం ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసనకు దిగారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన చేశారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ... శాసనసభలో జీపీఎస్ బిల్లు ప్రవేశ పెట్టనున్నందున ఈ నిరసన తెలుపుతున్నట్లు వారు చెప్పారు. జీపీఎస్ ఆమోదయోగ్యం కాదని ఉద్యోగులు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందుకు పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ వి.గంగయ్య, జిల్లా ఏపీ సీపీఎస్ ఈఏ జనరల్ సెక్రెటరీ పీవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించండి:ఎంపిపి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోలీసు అధికారులు స్పందించాలని ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి గురువారం ఎస్సై వెంకట నరసింహం ను కోరారు. నూతనంగా బాధితులు చేపట్టిన ఎస్సై వెంకట నరసింహం ను ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, బుచ్చినాయుడు కండ్రిగ సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ఉపసర్పంచ్ కె ఎం రాజా మర్యాదపూర్వక కలిసి శ్యాలువుతో సత్కరించి పరిచయం చేసుకున్నారు, ఈ సందర్భంగా ఉపసర్పంచ్ రాజా ఎస్ఐ ఎస్ఐ తో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న బాలికల సంక్షేమ వసతి గృహం వద్ద గస్తీ ఏర్పాటు చేయాలన్నారు, శుక్రవారం జరిగే వారపు సంతలో మహిళలు అధిక సంఖ్యలో వస్తారు వారికి భద్రత నిఘా ఏర్పాటు చేయాలన్నారు,సాయంత్రం బడి వేళలు ముగిసిన అనంతరం పోకిరి వ్యక్తుల అల్లరి చేష్టలకు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు, బజారులో ట్రాఫిక్ సమస్య నియంత్రించాలని కోరారు, అల్లరిమూకల ఆగడాలను నియంత్రించాలని కోరారు, దీనిపై ఎస్సై స్పందిస్తూ శాంతి భద్రతలు కల్పించడంలో ప్రజాక్షేమం కొరకు భద్రత చర్యలు చేపడతామని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం మేర్లపాక వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మేర్లపాక దళితవాడకు చెందిన విజయరత్నం కుమారుడు కె.రవి కుమార్ (46) మృతి చెందాడు. ఏర్పడు సీఐ శ్రీహరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మేర్లపాక దళితవాడకు చెందిన రవికుమార్ తమ గ్రామ సమీపంలోని పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో డ్రైవర్ గా పనిచేసే వాడు. మధ్యాహ్నం విధుల కోసం తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఫ్యాక్టరీకి చెందిన లారీ వెనుక నుంచి ఢీకొనింది. ఈ ఘటనలో రవికుమార్ వెనుక చక్రం కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఏర్పేడు సీఐ శ్రీహరి, సిబ్బంది వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఎం ధనుష్ ,ఎం విష్ణువర్ధన్ అనే ఇద్దరు మగ పిల్లలు, భార్య అలేఖ్య ఉన్నారు. కుమారుల్లో ఒకరు బీటెక్, ఒకరు ఇంటర్ చదువుతున్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మేర్లపాక దళితవాడ వాసులు కోరుచున్నారు.